కోరుట్ల: సామూహిక కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

మారుతీనగర్: మెట్‌పల్లిలోని త్రిశక్తి ఆలయంలో..

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం

- వరలక్ష్మీ వ్రతాలు, సామూహిక కుంకుమార్చన పూజలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

జగిత్యాల/మారుతీనగర్/సారంగాపూర్/కథలాపూర్/కోరుట్ల/కోరుట్ల రూరల్/మల్లాపూర్/ మల్యాల, ఆగస్టు, 16: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు, సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు వరలక్ష్మీ వ్రతం ఆచరించి ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, జగిత్యాలలోని శ్రీ భక్తమార్కండేయ, అష్టలక్ష్మీ, అభయాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో అర్చకులు నంబి నరసింహాచార్యులు, రోహిత్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు బట్టు సుధాకర్, బోనగిరి శ్రీనివాస్, నూనె రాధాకృష్ణ, రావికంటి రాములు, ఎర్ర రంజిత్ కుమార్, అనంతుల ప్రేమ్, కొత్తపెల్లి నాగభూషణం, గుడికందుల శ్రీనివాస్, తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య వరలక్ష్మీ వ్రతం చేపట్టగా, మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే, వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు, వరలక్ష్మీ వ్రతం చేపట్టారు. పూజల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు, మహిళా సంఘం అధ్యక్షులు పుల్లూరి మధుమిత, సంతోషిణి, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్, కథలాపూర్ మండలాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కోరుట్ల పట్టణంలోని అష్టలక్ష్మీ సమేత లక్ష్మీ నారాయణ స్వామి, హనుమాన్, దుర్గామాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కోరుట్ల రూరల్ మండలంలోని ఆలయాల్లో మహిళలు కుంకుమపూజలు చేశారు. మల్లాపూర్‌లోని దుర్గాదేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. మల్యాల మండలంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మల్యాల మండల కేంద్రంలోని లాస్య పాఠశాలలో చిన్నారులకు కరస్పాండెంట్ సుష్మా రావు వరలక్ష్మీ వ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

- రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్
- కొడిమ్యాల పీహెచ్‌సీ సందర్శన

కొడిమ్యాల: వైద్య సిబ్బందికి సూచనలు చేస్తున్న రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్

కొడిమ్యాల, ఆగస్టు 16: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి గది, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డు, పరిసరాలను పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలందించాలని ఆదేశించారు. దవాఖానలో అదనపు గదులు నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారి అర్చన, డిప్యూటీ ప్రోగ్రాం అధికారి రవీందర్, మండల వైద్యాధికారి పరమేశ్వరీ, సీహెచ్‌వో రాజశేఖర్, వైద్య సిబ్బంది సత్యనారాయణ, శ్రీధర్, కుతుబొద్దీన్, మురళి, శ్రీనివాస్, వెంకటనర్సమ్మ, వంశీ, లచ్చయ్య, సుదర్శన్, శ్రీలత, శ్రీజ, శ్రీనివాస్, రాజేశ్వరి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మోతే సబ్ సెంటర్ సందర్శన

జగిత్యాల రూరల్, ఆగస్టు 16: జగిత్యాల అర్బన్ మండలం మోతే సబ్ సెంటర్‌ను రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. మలేరియా, డెంగ్యూ ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

జగిత్యాల రూరల్, ఆగస్టు 16: జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో షీటీమ్, సైబర్‌క్రైమ్స్ టీమ్స్‌తో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన చట్టాలు, కొత్త చట్టాలు, సైబర్ నేరాలు, డయల్ 100, షీటీమ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, షీటీం ఎస్ఐ అలీబేగ్, రాజపూజిత, సైబర్ క్రైమ్ సభ్యుడు రాజేందర్, సాధికారత కేంద్రం టీమ్ అశ్విని, జెండ్ స్పెషలిస్ట్ గౌతమి, స్వప్న, మానస, రజిత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను శాలువాతో సన్మానిస్తున్న రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల, ఆగస్టు 16: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను జిల్లా రియల్ ఎస్టేట్ అండ్ కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జమాల్, ఉపాధ్యక్షుడు జంగా తిరుపతి, క్యాషియర్ పూసల శేఖర్, సహాయ కార్యదర్శి సత్యం, డైరెక్టర్ అబ్దుల్ సలాం, మాజీ సర్పంచ్ దుమాల తిరుపతి, వెంకటస్వామి, మారంపల్లి నారాయణ, షాకీర్, అమీర్, శ్రీధర్ రెడ్డి, శివ, రవి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, జిల్లా ఇంటర్ విద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, లెక్చరర్ విజయ్ తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల, ఆగస్టు 16: జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ నుంచి కండ్లపల్లి బ్రిడ్జి, బతుకమ్మ ఘాట్ వరకు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయించాలని 16వ వార్డు ప్రజలు శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కూతురు రాజేశ్, నాయకులు లింగారెడ్డి, వార్డు నాయకులు, ప్రజలు, తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల టౌన్/రూరల్, ఆగస్టు 16: అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యనభ్యసించే ఆసక్తి ఉన్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగాపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు చదివే ఆసక్తి ఉన్న వారికి రూ. 20 లక్షల ఉపకార వేతనంతో పాటు వీసా, టికెట్ ఫేర్ కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండి, TOEFL/ IELTS/ GRE/ GMATలో ఉత్తీర్ణులై, పాస్‌పోర్టు, వీసా కలిగి ఉండాలని వెల్లడించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

డీఎస్పీ ఉమామహేశ్వరరావు సన్మానిస్తున్న నిర్వాహకులు

కోరుట్ల, ఆగస్టు 16: యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు సూచించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మాస్టర్ మైండ్ కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్టిఫికెట్ల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ సర్టిఫికెట్లు ప్రదానం చేయగా, నిర్వాహకులు డీఎస్పీని సత్కరించారు. కార్యక్రమంలో సీఐ సురేశ్‌బాబు, నిర్వాహకుడు శివరాత్రి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జిల్లాలో భారీ వర్షం

మల్లాపూర్: పాతదాంరాజ్‌పల్లిలో వర్షపు నీటితో నిండిపోయిన కాలనీ

మల్లాపూర్, ఆగస్టు16: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామాల్లోని పలు కాలనీలు, రోడ్లు వర్షపు నీటితో నిండిపోయాయి. వర్షం పడడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. భారీ వర్షం పడడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

మల్యాల, ఆగస్టు 16: మండల వ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురుగాలులు వీయడంతో విద్యుత్‌శాఖ అధికారులు కొద్దిసేపు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

కొడిమ్యాల, ఆగస్టు 16: మండలంలో మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాల్లోని వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. కోనాపూర్ గ్రామ శివారులో వాగు ఉప్పొంగి ప్రవహించింది. ఉదయం వివిధ పనుల నిమిత్తం కొడిమ్యాల, ఇతర ప్రాంతాలతో పాటు పొలం పనులకు వెళ్లిన గ్రామస్తులు వాగుకు అవతలి వైపు ఉండిపోయారు. ఈ క్రమంలో గ్రామస్తులంతా కలిసి వాగు అవతల చెట్టుకు తాడు కట్టి, ఇటువైపు ట్రాక్టర్‌కు తాడు కట్టిన గ్రామంలోకి గ్రామస్తులను చేర్చారు.

రహదారిపై పడిన భారీ చెట్టు

- నిలిచిన రాకపోకలు
- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

రైల్వే గేటు వద్ద నిలిచిన వాహనాలు

కొడిమ్యాల, ఆగస్టు 16: మండలంలోని తుర్కాశీనగర్ శివారులో గల పెట్రోల్ బంక్ సమీపంలో కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై శుక్రవారం సాయంత్రం భారీ వృక్షం పడిపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెంటనే కొడిమ్యాల, గంగాధర పోలీసులు వచ్చి జేసీబీల సహాయంతో చెట్టును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. వెను వెంటనే నమిలకొండ గ్రామ శివారులోని రైల్వే గేటు వద్ద రైలు రావటంతో గేట్ మేన్ గేటు వేశాడు. రైలు వెళ్లిపోయిన తర్వాత గేటు పైకి లేవలేదు. దీంతో అప్పటికే చెట్టు పడడంతో భారీగా ట్రాఫిక్ జామ్ కాగా, రైల్వే గేటు పనిచేయకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. టెక్నీషియన్లు వచ్చి గేటును సరి చేయగా, సుమారు 3 గంటల తర్వాత ట్రాఫిక్ క్లియర్ అయింది. కొంత మంది ప్రయాణికులు ఇతర మార్గాల గుండా వెళ్లారు.

ఉద్యోగోన్నతి పత్రాలు అందజేత

మల్లాపూర్, ఆగస్టు 16: మండలంలోని విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న రంజిత్, విష్ణు, క్రాంతి, రాజేశ్, వినోద్, ఇసాక్‌కు అసిస్టెంట్ లైన్‌మెన్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉన్న తాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, వీరికి స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగోన్నతి పత్రాలను విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాస్ అందజేశారు.

జేఎల్ ఎంలకు ఉద్యోగోన్నతి పత్రాలు అందజేస్తున్న ఏడీఈ శ్రీనివాస్

పెగడపల్లిలో గంజాయి పట్టివేత

పెగడపల్లి, ఆగస్టు 16: ఐదుగురు యువకులు గంజాయి తరలిస్తుండగా పెగడపల్లిలో శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన ఐదుగురు యువకులు ముఠాగా ఏర్పడి, మల్యాలకు చెందిన ఓ వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఐదుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి 200 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

క్యూలైన్లో నిల్చున్న భక్తులు

ధర్మపురి, ఆగస్టు 16: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం శ్రావణమాస శుక్రవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి

జగిత్యాల టౌన్: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్, ఆగస్టు 16: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాథం, నారేందుల శ్రీనివాస్, ఎండీ శమీయొద్దీన్, సిరిపురం గంగారాం, గదాసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సంపత్‌రావు, ఒడ్డపెల్లి మురళి, రాజన్న, గంగరాం, అంజన్న పాల్గొన్నారు.

కోరుట్ల, ఆగస్ట్ 16: పట్టణంలో శుక్రవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీజేపీ నాయకులు నవీన్‌కుమార్, వెంకటేశ్, సాయిచంద్, మహేశ్, తదితరులున్నారు.

బ్రిడ్జిపై నిలిచిన వరద నీరు

బ్రిడ్జిపై నిలిచిన వరద నీరు

జగిత్యాల రూరల్, ఆగస్టు 16: జగిత్యాల అర్బన్ మండలంలోని శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కురిసింది. మోతే బ్రిడ్జిపై వరద నీరు నిలిచి ఉండడంతో వాహనదారులు, గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.

రూరల్ పోలీస్ స్టేషన్‌లోకి సీఐ కార్యాలయం

జగిత్యాల రూరల్, ఆగస్టు 16: జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పై భవనంలోకి సీఐ కార్యాలయాన్ని మార్చినట్లు సీఐ కృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ఆగస్టు 16: మండలంలోని రాంపూర్, రాంపూర్ ఒడ్డెర కాలనీ, ఓగులాపూర్, పోతారాం, రాజారాం, తాటిపల్లి, లంబాడిపల్లి గ్రామాలకు శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మల్యాల, రామన్నపేట ఏఈఈలు దయానంద్, శ్రీనివాస్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొనసాగుతున్న దీక్షలు

జగిత్యాల, ఆగస్టు 16: తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జగిత్యాలలో జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం నాటికి 14వ రోజుకు చేరింది. దీక్షా శిబిరాన్ని వివిధ సంఘాల నాయకులు సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జమాల్, తిరుపతి, శేఖర్, అబ్దుల్ సలాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కోసం కొనసాగుతున్న గాలింపు

మల్యాల, ఆగస్టు 16: రాంపూర్ గ్రామ పరిధిలోని వరద కాలువలో ఓ ట్రాక్టర్ గురువారం పడగా, శుక్రవారం ఘటనా స్థలాన్ని మల్యాల పోలీసులు, ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు. ట్రాక్టర్ యజమాని దున్నపోతుల మహేశ్ పెద్దపల్లి, రామడుగు నుంచి గజ ఈతగాళ్లను రప్పించి నీటిలో మునిగిన ట్రాక్టర్‌ను వెలికి తీసేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలం కాలేదు. దీంతో రాంపూర్ పంప్‌హౌస్ సమీపంలో గల క్రాస్ రెగ్యులేటర్ పై గేట్లను ఎత్తి కొంత నీటిని కిందకు వదిలారు. వరద కాలువలో నీటి మట్టం తగ్గితేనే ట్రాక్టర్‌ను బయటకు తీసే అవకాశాలు ఉన్నాయి.

విధుల్లో అలసత్వం వద్దు

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 16: పట్టణంలోని ఏరియా దవాఖానను శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో వైద్యుల కొరత, సరైన వైద్యం అందడం లేదని మీడియాలో కథనాలు వస్తున్న నేపథ్యంలో తనిఖీకి వచ్చిన ఆయన, దవాఖానలోని అన్ని విభాగాల్లో కలియదిరుగుతూ పరిశీలించారు. డైలీ ఓపీ ఎలా ఉంటుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసులపై డాక్టర్లను ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్‌లో నూతనంగా వచ్చిన వైద్యపరికరాలను పరిశీలించారు. ల్యాబ్, ఎమర్జెన్సీ సేవలు, డెలివరీ సెక్షన్‌లో పేషెంట్లకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రెగ్యులర్‌గా విధులకు హాజరు కాని వారిపై అసహనం వ్యక్తం చేశారు.

ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ చంద్రశేఖర్

విద్యానగర్, ఆగస్టు 16: జిల్లా దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ చంద్రశేఖర్‌ను నియమిస్తూ శుక్రవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం జిల్లాలో అనస్థీషియా వైద్యుడిగా పని చేస్తున్నారు.

ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ల నియామకం


ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవి, నాయకులు

సారంగాపూర్, ఆగస్టు 16: ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన రామడుగు రవి నియమితులయ్యారు. కాగా, శుక్రవారం ఆయన జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామడుగు రవి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీర్‌పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, నాయకులు పల్లపు వెంకటేశ్, ఆకుల రాజిరెడ్డి, ఆసాది హరీశ్, వాసం శ్రీనివాస్, తదితరులున్నారు.

సారంగాపూర్, ఆగస్టు 16: ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామానికి చెందిన ఏనుగు జోగిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏనుగు జోగిరెడ్డి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న మదర్సాల అధ్యక్షుడు అబ్దుల్ జావిద్

మెట్‌పల్లి, ఆగస్టు 16 : పట్టణంలోని ఖబ్రస్థాన్లలో పిచ్చిమొక్కలు తొలగించాలని మదర్సాల అధ్యక్షుడు అబ్దుల్ జావిద్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట ఆల్ ఉదా అధ్యక్షుడు అబ్దుల్ అలీం ఉన్నారు.

ప్రతిభావంతురాలికి సత్కారం

మేడిపల్లి, ఆగస్టు 16: మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన గాండ్ల తేజస్విని నీట్ ఫలితాల్లో 573 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1623 ర్యాంక్ సాధించింది. తేజస్వినిని శుక్రవారం గ్రామ ప్రత్యేకాధికారి, నాయబ్ తహసీల్దార్ ఆనంద్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాన నరేశ్, నాయకులు అయిల్నేని గంగారావు, దురిశెట్టి కాంతయ్య, చంద్రయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మేడిపల్లి, ఆగస్టు 16: భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన మిద్దె అనిల్ ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి శుక్రవారం ఉదయం ఫౌండేషన్ సభ్యులు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు రూ. వెయ్యి నగదు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నెల్లుట్ల ప్రభాకర్, పుల్లూరి దేవయ్య, దండికం మహేశ్, లింగాల తిరుపతి, బండంపల్లి ఆశాలు, మిద్దె భూమక్క, కుంట సురేశ్, నరేశ్, బండంపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలాల్లోకి దూసుకెళ్లిన కారు

జగిత్యాల రూరల్, ఆగస్టు 16: మండలంలోని వడ్డెరకాలనీ సమీపంలో గల పొలాల్లోకి శుక్రవారం కారు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. పూర్తి